ANDHRA BHOOMI
HYDERABAD ANDHRA PRADESH
Phone Editorial—72127 Office Three Lines—72126
Reg. H. 309
Date = 25-4-70 = D.C
ఉదయం*
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

	శాశ్వత చందాదారు	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక నెలకు	3-75	4-35	4-90
మూడు నెలలకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (తం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

పెండ్లిండ సీజన్‌కు కొత్తగా వచ్చినవి
బనారస్ చీరెలు
అందమైన ఆకర్షణీయమైన రంగులు డిజైనులో గలవి
బనారస్ శారీ షో రూమ్
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ 29
ఫోన్ 37603
మహమ్మద్ యాకూబ్ అండ్ సన్స్‌వారి
దాంతి బనారస్

సంపుటి : 10 సంచిక 201 * సికిందరాబాద్ 25—4—1970 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

ప్రజలు అంగీకరిస్తే ఉపరాష్ట్ర ప్రతిపత్తి సూచన సమ్మతమే

తెలంగాణ సమస్యపై ప్రజాసమితి అధ్యక్షుడు చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 24 (పి. టి. ఐ)

ప్రజలలో అధిక సంఖ్యాకులు కనక అంగీకరిస్తే తెలంగాణకు ఉపరాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలనే సూచనను ప్రజాసమితి సమ్మతిస్తుందని సమితి అధ్యక్షుడు డాక్టర్ యం. చెన్నారెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ ఆయన పైవిధంగా తెలిపారు

తెలంగాణా సమస్య పరిష్కారానికి కేంద్రమే ఆ సూచన చేసినదా అనే విషయాన్ని ఖండించడానికి కానీ, ధృవీకరించడానికి కానీ ఆయన నిరాకరించారు

ప్రజాసమితి అధ్యక్షుడు నేడు మూడు రోజులుగా జరుగుతున్న పంతులవారి నిరాహార దీక్షల కార్యక్రమంలో భాగంగా నేడుఆయిన నిరాహారదీక్షలో పాల్గొన్నారు

తెలంగాణా సమస్య పరిష్కారి విషయంలో ఏదో ఒక అంగీకారానికి రావలసినదిగా సీనియర్ శాసనసభ్యులు, మంత్రులతో పాటు పలువురు ప్రముఖులు అనునిత్యమూ తమవద్దకువచ్చి కోరుతున్నారని ఆయన విలేకరులకు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు [illegible] కార్మికమంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడా ఆ విధంగా వచ్చి కోరినవారిలో ఉన్నారు. ముఖ్యమంత్రి ప్రతినిధులుగా తానువచ్చి కూర్చొనుడుతున్నట్టుకూడా వారు చెప్పారు. తెలంగాణాకు ఉపరాష్ట్ర ప్రతిపత్తి కల్పనతో పాటు తమ సమస్యా పరిష్కారానికి వారు పలుసూచనలు చేసారని ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు

అయితే తాము ప్రతినిధినీ పంపలేదని ముఖ్యమంత్రి ఖండించారు. అందువల్ల బాధ్యతగల పాయకు డెవరైనా సూచి నేరిప్ప తాము ఆ ప్రతిపాదనను గణనలోకి తీసుకోనని ఆయన అన్నారు

ఏదో ఒక విధమైన పరిష్కారి మార్గాన్ని ఆశ్రయించు ఉపరాష్ట్ర ప్రతిపత్తికాని అంగీకరించవలసినదిగా తిరు (చెన్నారెడ్డి)కు నచ్చచెప్పవలసినదని ప్రత్యేక రాష్ట్రవాది. తెలంగాణా పక్షపాతంగల పత్రికలూ అయిన శ్రీ టి. ఆంజయ్యకు కార్మిక మంత్రి శ్రీ సంజీవరెడ్డి బహిరంగంగానే కోరారని కూడా చెన్నారెడ్డి చెప్పారు. అయితే తెలంగాణాపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకారణమై ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఖాయమైనట్టు తెలుస్తున్నదనీ, ఇక ఆ ఏర్పాటు ఎప్పుడో అనేదే తేలవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

నేటి మూడవరోజు ఉద్యమ సందర్భంగా నగరంలో మొత్తం పన్నెండుకుపైగా కేంద్రాలలో సుమారు 350 మంది తెలంగాణ ప్రజాసమితి కార్యకర్తలు నిరాహారదీక్ష జరిపారు.

శాసన సభ్యుడూ తెలంగాణా ప్రజాసమితి హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడూ అయిన శ్రీ మామిడి రావు, ప్రజాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] మోహన్ ప్రభృతులు కూడా డాక్టర్ చెన్నారెడ్డితో పాటు నేటి నిరాహారదీక్షలో పాల్గొన్నారు

హైదరాబాద్ జిల్లాలో నిరాహారదీక్ష శిబిరాలను తొలగించడం, కార్మికులపట్ల దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యలకు పోలీస్ అధికారులు పాల్పడుతున్నారని శ్రీ మామిడి రావు ఖండించారు.

ప్రజలు జరుపుతున్న ప్రజా స్వామ్య పోరాటాన్ని నక్సలైట్ ఉద్యమం కంటే ఘోరమైనదిగా ప్రభుత్వం భావిస్తున్నదని చెన్నారెడ్డి విమర్శించినట్టు యు.ఎన్.ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

విద్యార్థుల విషయంలో ప్రజాసమితి పట్టించుకోవడం లేదనే భావం విద్యార్థి వర్గాలలో ఉన్నదనీ, అది సరికాదనీ కేసులలో చిక్కుకున్న విద్యార్థుల తరిపున వాదించడానికి న్యాయవాదులను పెట్టాలని ఆయన చెప్పారు. అయితే అరెస్టయిన విద్యార్థులను జామీనుపై విడుదల చేయించడం విధులుకేతొంతి ఆలస్య మవుతున్నది అంతి మాత్రంచేత విద్యార్థుల పంతి పట్టించుకోవడం లేదనడం సరికాదని ఆయన వివరించారు

విద్యార్థులకు నష్టం లేకుండా చూసే నిమిత్తం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత తగు విధంగా నిబంధనలు రచించ వలసనికూడా ఆయన చెప్పారు.

వరంగల్

కొందరు విద్యార్థులు, విద్యార్థినులతో సహా మొత్తం 61 మంది నేడు నగరంలో పంతులవారి నిరాహార దీక్షలో పాల్గొన్నారని పి.టి.ఐ. విలేకరి తెలియచేశారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు విప్పపాయంతం దక్కన్ క్రానికల్ - ఆంధ్రభూమి ప్రెస్‌లో బాకుంతయారీ విభాగానికి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

పరీక్షల సమయంలో టీచర్లపై దాడులు

నష్టపరిహారం విషయంలో పోలీసులతో చర్చించనున్నట్టు కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి ఐ)

పరీక్ష హాళ్ళలోను బయట విద్యార్థులు ఉపాధ్యాయులపైన పరీక్షా నిర్వాహకులపైన దాడులు చేస్తుండటం వల్ల ఉత్పన్నమవుతున్న తీవ్ర సమస్యను తాము రాష్ట్రాల విద్యామంత్రులతో చర్చించనున్నామని. ఇట్టి దాడులలో తీవ్రంగా గాయపడే లేక మరణించే వారికి ఎట్టి నష్టపరిహారాన్ని ఇవ్వాలో ఆలోచిస్తామని నేడు లోక్ సభలో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు తెలిపారు

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రశ్నపై శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి (ఇండి) డాక్టర్ సుశీలా నాయర్ (ప్రతిపక్ష కాంగ్రెస్) చేసిన అనుబంధ ప్రశ్నలకు డాక్టర్ రావు సమాధానమిస్తూ ఉపాధ్యాయులపై ఈవిధంగా దాడులు జరుగుతుండటంవల్ల ఉత్పన్నమయ్యే ప్రమాదాన్ని గురించి పార్లమెంటులోని వివిధ పక్షాల సభ్యులతో తాను చర్చించనున్నట్టు చెప్పారు.

పలువురు సభ్యులు విద్యార్థులు జరుపుతున్న దౌర్జన్యాలను పరీక్షలలో కాపీలు కొట్టడానికి అనుసరిస్తున్న పద్ధతులను వివరించారు.

ఆచార్యక్రిపలానీ (ఇండి) మరికొందరు సభ్యులు ప్రస్తుత పరీక్షా విధానాన్ని తక్షణమే సంస్కరించాలని కోరారు.

తరచుగా జరుగుతున్న దాడులవల్ల అధ్యాపకవర్గం కాలాశలను పడుతున్నదని మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు పరీక్షల నిర్వాహకులను పోలీస్ రక్షణను ఇస్తున్నాయని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ రావు అన్నారు.

పరీక్షల పర్యవేక్షణ బాధ్యతను

(మిగతా 6వ పేజీలో)

సింథటిక్ డ్రగ్స్ కార్మికుల సమ్మె. నేడో రేపో పరిష్కారం

కేంద్రమంత్రి త్రిగుణసేన హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (యుఎన్ఐ)

హైదరాబాద్‌లోని సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సమ్మె విషయం పరిశీలించి ఒకటి రెండు రోజులలో పరిష్కరిస్తామని కేంద్ర రసాయనిక శాఖామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు హామీ ఇచ్చారు.

అధికారి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నేడు ఈ విషయం తర్కానికి వచ్చినప్పుడు ఆయన పైవిధంగా హామీ ఇచ్చారు

తెలంగాణానుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యుల కోర్కెపై ఈవిషయం చర్చ జరిగినది

ప్రభుత్వరంగంలో నెలకొల్పిన సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీలో మూడు వేల మంది కార్మికులు ఉద్యోగులు 45 రోజులుగా ఆరు వేతనాలకై సమ్మె చేస్తున్నారు. ఈసమ్మె వలితంగా ఇంతవరకు 70 లక్షలరూపాయలనష్టంవాటిల్లినదని అంచనా వేయబడింది

కార్మికులు రాజీపరిష్కారాన్నికోరుతున్నారనీ, ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించవలసిందిగా రాష్ట్ర ప్రధాని చండీరాణాగారి నేతృత్వంలో ఎమ్మెల్యేలు నిరాహారదీక్ష చేస్తానని తెలంగాణా నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి హెచ్చరించడంతో ప్రధాని ఇందిరా గాంధీకి ఆగ్రహం కలిగింది.

తాను ఇటువంటి బెదరింపులకుగానీ, నిరాహార దీక్షలకుగానీ లొంగేది లేదని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారు

సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘానికి శ్రీ వెంకట స్వామి అధ్యక్షులు

సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ సమీపంలోనే ప్రభుత్వరంగంలో నెలకొల్పిన ఫ్యాక్టరీలు మరికొన్ని ఉన్నాయనీ, ఈఫ్యాక్టరీల కార్మికులతో సమానమైన వేతనయినా సింథటిక్ డ్రగ్స్ కార్మికులకు ఇవ్వడం లేదని కార్మికుల న్యాయమైన కోర్కెలను సమ్మతించకుండా మేనేజ్ మెంటు మొండికేసి అవలంబిస్తున్నదని శ్రీ వెంకటస్వామి అన్నారు

వేతనంలో ఏ మొత్తంగా కొంతా తాత్కాలికంగా 30 రూపాయలయినా పెంచాలనీ కార్మిక సంఘం కోరిందనీ 25 రూపాయలు పెంచడానికి మేనేజ్ మెంటు సిద్ధంగా ఉన్నదనీ ఇటూ అటూ గా సమన్యాయంగా 27 రూపాయల 50 పైసలకు రాజీ పరిష్కారం కుదుర్చుకోవచ్చని శ్రీ వెంకటస్వామి అన్నారు.

తెలంగాణాలో ఉన్నందుకని ఈపరిశ్రమలోని కార్మికులకు అన్యాయం చేయడం భావ్యంకాదని శ్రీ జి ఎస్. మేల్కోటే అన్నారు.

కేంద్ర కార్మికశాఖ సహాయ మంత్రి శ్రీ భగత్ జీ ఆజాదీ జోక్యంచేసుకొని కార్మికులకోర్కె న్యాయమైనదే కాబట్టి మేనేజ్ మెంటు అంగీకరించడం అవసరమని అన్నారు

టర్కీలో తిరిగి భూకంపం

ఇస్తాంబుల్, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

టర్కీ పశ్చిమ ప్రాంతంలో నిన్న తిరిగి భూమి కంపించింది.

ఈ భూకంపంలో ప్రాణనష్టం జరిగిన వివరాలు తెలియలేదు. అయితే 43 మందికి గాయాలు తగిలాయి.

గత మార్చి నెలలో గెడ్డే ప్రాంతంలో తీవ్రంగా భూమి కంపించింది. ఇప్పుడు గెడ్డే [illegible] ప్రాంతంలో సంభవించిన భూకంపంలో [illegible] వందలమంది గృహాలు, మూడు మసీదులు ధ్వంసమయ్యాయి

5 వేల మంది నివసించే పెలెక్‌డే గ్రామం తీవ్రవస్థానికి గురయినట్టు అధికారులు తెలియజేశారు. ఈ గ్రామం డెమిర్సీకి ఆగ్నేయంగా ఉన్నది.

జ్యోతిబాసు హత్యా ప్రయత్నం కేసులో ఐదుగురి అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి టి ఐ)

హాట్నా రైలు స్టేషన్‌లో బెంగాల్ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసుపై తుపాకి కాల్పులు జరిగింది ఆయనను హత్య చేయడానికి యత్నించిన కేసులో అనుమానంపై ఇంతవరకు ఐదుగురిని అరెస్టు చేసారని కేంద్ర హోంమంత్రి యశ్వంత్ రావ్ చవాన్ నేడు లోక్ సభలో శ్రీ వై. ఎస్. ఖుష్వా అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

జ్యోతిబాసు కారును ఆపిన ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, ఏప్రిల్ 24 (పి టి.ఐ)

హౌరాలోని బాగ్నాన్ సచివాలయ సమీపంలో జెండాలు ప్రదర్శిస్తూ మార్చ్‌ను జరుపుతుండు శ్రీ జ్యోతిబాసు కారును అటకాయించిన కొందరు ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు రెండు రౌండ్లు బాష్పవాయి గోళాలు ప్రయోగించారు.

నాల్గవ ప్రణాళిక ముసాయిదా మార్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి ఐ)

జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించిన పెట్టుబడి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని నాల్గవ ప్రణాళిక ముసాయిదా ఆధ్యాయాలను [illegible] నిమ్నమై ఉన్నది

1969-70 వ సంవత్సరంలో ప్రణాళిక సంఘ ప్రధాన కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలో పై విషయం తెలియచేసారు. ఆ నివేదికను నేడు పార్లమెంటుకు సమర్పించారు.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారం విస్తరణకు పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 24 (యు. ఎన్. ఐ.)

రూ. 7 కోట్ల 60 లక్షల వ్యయంతో విశాఖపట్టణంలోని హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారాన్ని పరిమాణంగా అభివృద్ధిపరచే పథకం ఒకదానిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది

ఈ పథకంలో భాగంగా అరకోటి 20 లక్షల వ్యయంతో నౌకా నిర్మాణ విభాగాన్ని, దాని అనుబంధ శిక్షణ విభాగాన్ని విస్తరించుతారు.

వాల్టన్ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ నౌకా నిర్మాణ కర్మాగారంలో 21 భారీ నౌకలను నిర్మించుతారు. ఈ భారీ నౌకలు కాక విశాఖపట్టణం పోర్టు ట్రస్టుకు [illegible] గ్రాబ్ డ్రెడర్లు [illegible] చిన్నతరహా నౌకలను ఈ కర్మాగారం నిర్మించుతుంది.

ప్రస్తుతం ఈ పథకమార్గాలలో కాలంకు మూడు నౌకలను నిర్మించుతున్నారు వాల్టన్ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేనాటికి మొత్తం ఆరు నౌకలను ప్రతి దీనిలో తయారవుతాయి. నౌకల నిర్మాణం పూర్తితోపాటు భారీ నౌకలు మరమ్మతులు కూడా దీనిలో చేయబడుతాయి.

1941లో ఈ నౌకా నిర్మాణ కర్మాగారాన్ని ఏర్పాటుచేసినప్పటినుండి ఇప్పటి వరకు 52 నౌకలకు నిర్మాణం దీనిని నిర్మించారు మరో మూడు నౌకల నిర్మాణం పూర్తికి వస్తున్నది. మరో ఇటీ నిర్మాణపు తుది దశలలో వున్నది.

కొద్ది నెలలలో కాలంలోపల 8 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కొత్త డ్రైడాక్ త్వరలో తయారవుతుంది. ముందు అన్నిటికంటే పెద్ద, చిన్న నౌకలు మరమ్మతు ఇక్కడ సౌకర్యమవుతుంది.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారానికి భారతీయ షిప్పింగ్ కార్పొరేషన్ ప్రధానమైన తాదారు 1861 నుండి ఇదివరకు నిర్మించిన 21 నౌకలలో 18 నౌకలను ఇది కొన్నది

ఈ నౌకా నిర్మాణ సంస్థ నౌకాదళానికి సంబంధించిన శిక్షణ ఇచ్చే డిపార్టుమెంటు నౌకలను కూడా నిర్మిస్తుంది.

కాంబోడియాలో కీలక పట్టణం గెరిల్లాల కైవసం

నామ్‌పెన్, ఏప్రిల్ 24 (రాయిటర్)

కీలక రాష్ట్రమైన టోనియో రాష్ట్రం పరిధిలోని పట్టణమైన అంగ్ లువ్‌పట్టణాన్ని "విముక్తి పోరాటవాదులు" అని పిలవబడే కమ్యూనిస్టు బలాలు నిన్న దాడిజరిపి ఆక్రమించాయి

కాంబోడియా రాజధానికి నాలుగు కిలోమీటర్ల దక్షిణంగా 40 మైళ్ళ దూరంలో ఈపట్టణం ఉన్నది.

బెంగాల్‌లో త్వరలో మరో కాంగ్రెస్ పార్టీ అవతరణ

కలకత్తా, ఏప్రిల్ 24 (యు.ఎన్.ఐ)

పశ్చిమ బెంగాల్ లో మరో కాంగ్రెస్ పార్టీ అవతరించనున్నది.

మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీతో రహస్య సంబంధాలు పెట్టుకున్నారనే ఆరోపణపై బంగా కాంగ్రెస్ నుండి బహిష్కరించబడిన పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సుకుమార్ రాయ్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడనున్నది.

మార్క్సిస్ట్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సంయుక్తంగా ఏర్పాటుకు తమ పార్టీ యత్నిస్తుందని శ్రీ సుకుమార్ రాయ్ చెప్పారు.

కొన్ని జిల్లాలలో ఇప్పటికే సభ్యత్వ సంఘాలు ఏర్పడినట్టు ఆయన చెప్పారు.

"ఆంధ్రభూమి", "దక్కన్ క్రానికల్" పత్రికల ప్రెస్‌లో బ్లాకులవిభాగానికి ప్రారంభోత్సవం

ఉభయ పత్రికల అభివృద్ధికై జె. వి. శుభాకాంక్షలు

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

లక్ష రూపాయల వ్యయంతో దక్కన్ క్రానికల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్లాకుల తయారీ విభాగానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

క్రానికల్ సంస్థ గత 34 సంవత్సరాలలో క్రమానుగతంగా సాధిస్తున్న అభివృద్ధిని ఆయన ప్రశంసించారు.

క్రానికల్, ఆంధ్రభూమి పత్రికా యజమానుల నిరంతర కార్యదీక్ష వీరిని అభివృద్ధి పథాలన్నిటిపట్టుదల రూపాయలకు 15 లక్షల విలువచేసే మరో రోటరీ యూనిట్ కొల్పు సంకల్పించడం జిల్లాలకు పత్రికలు తీసుకొని వెళ్ళడానికి స్వయంగా మోటార్ శకటాన్ని నేటినుండి ఏర్పాటు చేయడం వంటి పనులు ఈపత్రికలను త్వరలో అభివృద్ధి శిఖరాలను అందుకొనేలా చేయగలవన్న విశ్వాసాన్ని ఉపముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

అభివృద్ధి చెందుతున్న దేశ ఆర్థిక వ్యవస్థలో వార్తాపత్రికలు నిర్వహించుతున్న మౌలికమైన పాత్రను వివరిస్తూ క్రానికల్ ఆంధ్రభూమి ప్రజాభిమానాన్ని ఇంకామారిగొనాలని ఆయన కాంక్షించారు.

క్రానికల్, భూమి రాష్ట్రమంతటా పత్రికలుగా అభివృద్ధి చెందాలని, రాష్ట్రంలోని అన్నిప్రాంతాలకు చేరాలని పూర్వ హైదరాబాద్ సంస్థానంలోని భాగాలుగా ఉన్న కర్నాటక, మహారాష్ట్రాలలో కూడా ఈ పత్రికలు పర్యాటకులకు పెంచుకొనవలసిన శ్రీ జె. వి. నరసింగరావు సూచించారు. ఈ పత్రికా నిర్వాహకులు సమష్టి కుటుంబంగా ఆదర్శవంతంగా వ్యవహరిస్తున్నందుకు వారిని అభినందించారు.

క్రానికల్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్ తొలుత ఉపముఖ్యమంత్రికి స్వాగతం పలికారు పత్రికల అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. క్రానికల్ ఆంధ్రభూమి ఏర్పాటు చేసిన అంటే పెట్టుకొనకుండా నిష్పాక్షికంగా వార్తలను ప్రజలకు అందించుచున్నాయన్నారు.

జనరల్ మేనేజర్ శ్రీ కె ఆర్. విష్ణు క్రానికల్ ఆంధ్రభూమి పత్రికలు చేస్తున్న సేవను ఉపముఖ్యమంత్రి అనుపమ సహకారాలను ఈ పత్రికల యాజమాన్యానికి అందించుచుండటాన్ని ప్రస్తావించారు. బ్లాక్ తయారీ విభాగాన్ని నెలకొల్పడం వల్ల ఈ పత్రికలు అభివృద్ధిపథంలో మరో అడుగు ముందుకు వేస్తాయన్నారు.

ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ గోరాశాస్త్రి ప్రసంగిస్తూ బ్లాక్ తయారీ విభాగం ఏర్పాటు క్రానికల్ ఆంధ్రభూమి పత్రికలకు

(మిగతా 6వ పేజీలో)

హిందీకి మద్రాస్ మంత్రి వ్యతిరేకత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 24

హిందీకి అధికారభాష ప్రతిపత్తి కల్పించడానికి తమ రాష్ట్రం ఎప్పటికీ అంగీకరించదని తమిళనాడు పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. మాధవన్ ఇక్కడ ప్రకటించారు.

పేకమిషన్ సిఫారసుల ఆధారంగా తాత్కాలికసహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తాత్కాలిక సహాయం మంజూరు సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వానికి పానుభూతి కలదనీ, పే మూడవ పేకమిషన్ సూచించిన పద్ధతిలో మాత్రమే ఈ సమస్యపట్ల వ్యవహరించాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ లోక్ సభలో నేడు ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ పి. నీలకంఠ వివరించారు.

శ్రీ ఎస్.ఎమ్. లెర్జీ మాతల కు కమిషన్ గురించి ప్రస్తావన తెచ్చినమీదట సభ్యులు ఈసమస్యపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచడానికి సభాధ్యక్షులు కొంతవ్యవధి ఇచ్చారు

చర్చలలో పాల్గొన్న సభ్యులు కమిషన్‌లో కార్మిక ప్రతినిధి లేకపోవడం పట్ల నైరాశ్యాన్ని వ్యక్తపరిచారు. కమిషన్ నివేదికను పరిశీలించడానికి కొంత విధించలేదని మరికొందరు విమర్శించారు.

ఐ.సి.ఎస్. ఉద్యోగుల ప్రత్యేక సౌకర్యాల తొలగింపు బిల్లు

ఈనెల 28వ తేదీన లోక్‌సభ పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి టి ఐ)

ఐ.సి.ఎస్. అధికారులకు గల ప్రత్యేక సదుపాయాలను తొలగించడానికి గాను ప్రతిపాదించిన ప్రైవేట్ బిల్లును ఈనెల 28వ తేదీన ప్రభుత్వ వ్యవహారాలకు కేటాయించిన వ్యవధిలోనే లోక్ సభ పరిశీలిస్తుంది.

ప్రాదేశిక హక్కులకు సంబంధించిన వాధ్ పాయ్ బిల్లు బిల్లే ఈ బిల్లు విషయంలోకూడా వ్యవహరించడానికి న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ అంగీకరించారు.

బస్సును దగ్ధం చేసిన నేరంపై వికారాబాద్ వద ఏడుగురి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 24

వికారాబాదు వద బస్సును తగులబెట్టిన సంఘటనను పురస్కరించుకుని ఏడుగురు తెలంగాణా ఆందోళన కారులను అరెస్టు చేసినట్టు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అపోలో వైఫల్యానికి కారణం చిన్నసైజు పరికరమని వివరణ

వాషింగ్టన్ ఏప్రిల్ 24 (యు పి ఐ)

అపోలో-13" వైఫల్యానికి కారణం ఒక చిన్నపరికరమని ఇంతవరకు జరిపిన పరీక్షలు పలితంగా నిర్ధారించినట్టు "నాసా" అధిపతి తెలియజేశారు.

ఈ నెల 11న చంద్రమండల యాత్రకు ఎట్టిజాప్యం లేకుండా నిర్వహించవచ్చునని, ఈ చిన్నపరికరాన్ని సులభంగా మార్చి కొనవచ్చునని ఆయన వివరించారు.

చాంగ్‌కై షేక్ కుమారుని హత్యకు విఫలప్రయత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి ఐ)

తైవాన్ విదేశాంగ అధ్యక్షుడు చాంగ్ కై షేక్ కుమారుడూ, ఉపప్రధాని అయిన చాంగ్ చింగ్ కువోపై నేడు ఇక్కడ ఎవరో కాల్పులు జరిపారు

చాంగ్ చింగ్ కువో తీవ్రంగా గాయపడలేదు.

తైవాన్ నుండి వచ్చిన ఇద్దరు పైలట్లు ఈ నేరానికి పాల్పడినట్టు అనుమానించి అరెస్టు చేశారు

పంచాంగం

శనివారం, ఏప్రిల్ 25

శ్రీమన్మహామండలేశ్వర శ్రీ చంద్రమాన సాధారణనామ సంవత్సర దక్షిణాయణ వసంత ఋతౌ చైత్ర మాసే శుక్ల పక్షే దశమి సాయంత్రం గం 5-38 ని॥ వరకు తదుపరి పంచమి శ్రేష్ఠ సాయంత్రం గం 6-38 ని॥ వరకు తత్పశ్చాత్ మూల నక్షత్రం రాత్రి గం. 2-17 ని॥ వరకు తదుపరి గం. 3-48 ని॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వేచ్ఛలేవన్ కూ క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహప్రవేశమందు మార్పులకూ వ్యాపార సంబంధ విషయములకూ శుభము

మధ్యాహ్న పూర్వం సమయములు వ్యాపారోపయోగమైనవి. గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నము లకూ, స్వేచ్ఛలేవన్ కూ, బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపారరంగం:- కొండెబంగారములు, యథాశక్తముగానుండును మా నెలం, మా నెగింజలు, ప్రత్తిజనప కారి స్టాకులు మధ్యస్థం తిరుగును.

ఆంధ్రభూమి

శనివారం, 25 ఏప్రిల్ 1970

పద్మానది-మెకాంగ్ నది

అనుదినమూ ఒకే సమస్య తీసుకుని ఏకతాన మీటలు రాపాడించడం అందరకూ విసుగు దలగా ఉంటుంది:- బహా తప్పదు:- సమస్య మూడబోకే కొద్దీ పరిణమించింది:- మనం దూరంగా ఉన్నామగుక, ఎటువంటి సంబంధమూ లేదని భావించడం ప్రమాదకర ఆలోచన వరళి, శరీరంలో ఒక భాగం,- ఎంత చిన్న దైనాసరే రుగ్మతకు లొంగిపోతే, క్రమంగా శరీరమంతా బాధపడుతుంది:- దేశం కూడా అంతే

పశ్చిమ బెంగాల్‌లో అరాచకం తాండవిస్తున్నది:- అదిలేదు,- అంతులేదు:- దేశంలో తక్కిన ప్రాంతాల జనావళికి విసుగు జనించింది:- "నిత్యం చచ్చేవారికి ఏడ్చేవారెవరు ?" అనే సామెతవలె. కుతూహలంకూడా కరిగిపోతున్నది,- ఒకవేళ బాధపడినా, ఉద్వేగం తెచ్చుకున్నా జేసేది,- చేయగలిగినది, ఏముంది ?- ప్రజలు నిస్సహాయులు.

అంతవరకూ విజం:- కాని, బెంగాల్ దీనికి ప్రాంతీయ వ్యవహారంకాదు:- నిస్సందేహంగా అది జాతీయ సమస్య.

తక్కిన ప్రాంతాల వారందరూ మేలుకోవాలి:- వేటి బెంగాల్ ప్రభుత్వం మందగొడితనాన్ని హుటుగా అభిశంసించాలి:- కేంద్రం అనుసరిస్తున్న బాధ్యతారహిత విధానాన్ని తీవ్రంగా విరమించాలి

కేంద్రానికి ఆధికారాలోని రాడికల్ యూ దేశంలో పీకల్లోతు హక్కుల పరిరక్షణ ఎక్కువ ముఖ్యం:- కంబోడియా ప్రజల ఆక్రందనలకు మన పాలకులు చలించిపోతారు:- ఒకటే హడావుడి:- అగ్ర రాజ్యాలకు లేఖల బట్వాడా:- మెకాంగ్ నది ప్రవాహంలో వందలాది విరతప్రాణులు తరలిపోతున్నవని వికల మనస్కులవుతున్నారు.

మనందరపై నివసించే వారందరూ కలిసి ఒక కుటుంబం:- అలా భావించి స్పందించడం మానవత్వానికి చిహ్నం.

అతే, మనందర కుటుంబంలో బెంగాల్ దీనజనావళికూడా ఉన్నారా,- లేరా ?- వారు మన దేశీయులవునా కాదా ?

కేంద్రప్రభుత్వానికి, అంతులేని వహనం:- బెంగాల్‌లో ప్రెసిడెంటు పరిపాలన ఏర్పడి ఒక నెల దాటింది:- "సమస్యను విస్మరించలేదు:- పరిణామాలను జాగరూకతగా గమనిస్తున్నాము:-" అంటుంది కేంద్రం:- రమనింతుతున్నదేమిటి ?- మనూరు రెండున్నర జిల్లాలమంది పక్షలైటులు దారుణ హింసాకాండను అనుదినం యదేచ్ఛగా కావరిగిస్తున్నారు:- మన పత్రులపైన దాడిచేస్తున్నారు:- విద్యాలయాలను ధ్వంసం చేయడానికి బాంబుల సహాయంతో భీకర కార్యక్రమం కొనసాగుతున్నది,

నివారించే బలం పోలీసులకు సహజంగా ఉండాలి:- ఎందుకోగాని వారిలో కొరవ లోపం ఉంది:- కారణం తెలియదు:- గవర్నర్ ధావన్ గారూ, కేంద్ర హోమ్‌మంత్రీ, నివారించాలి:- బాధ్యతాయుత పదవులను నిర్వహించే మన్యులు దేశంపట్ల తమ విధులను విస్మరించరాదు

రాష్ట్రపతికి ప్రతినిధిగా శ్రీ ధావన్‌గారు బెంగాల్ రాష్ట్రాన్ని పరిపాలించాలి:- ప్రభుత్వ నిర్వహణలో ఆయనకు తోడ్పడి, యంత్రాంగాన్ని పటిష్ఠపరచడానికి ఐదుగురు సలహా దారులను నియమించారు:- అటు అరాచకం పెచ్చుమీరి జనం ఆక్రోశిస్తూంటే, ఇటు సలహాదారులకు పరిపాలనా శాఖల నిర్వహణ తతంగం వివాదంలో పడింది.

కేంద్ర ప్రభుత్వం ఒక నిశ్చయానికి రావాలి:- పక్షలైటుల అణచివేతకు ప్రత్యేక కారణం అవసరమని ఇంతకాలం గడిచిన తరువాత అమానుష పంథనులను అసంఖ్యాకముగా జరిగిన అనంతరం, కేంద్రానికి ఒక ఆలోచన మెరిసింది:- సంవత్సరం క్రితం- కనీసం- రావలసిన ఆలోచన:- చక్కచక్కా కదిలి, కారణాన్ని ప్రకటించి, కఠినచర్యలను తీసుకుంటే. హింసాకాండ చాలావరకూ అణగారేది; సంవత్సరం క్రితం కాంగ్రెస్ పార్టీలో చీలిక రాలేదు:- ఇతర పార్టీలవారిని సమన్వయం చేసుకోవలసిన అగత్యం ఆవారు లేదు

శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధికి చెందినవనే అంశం ఉందిగాని, అసాధారణ పరిస్థితులలో కేంద్రం తన బాధ్యతను, విద్యుక్త ధర్మాన్ని, త్యాగంచేసి కేవలం ప్రేక్షకునివలె కూర్చోవాలనేది రాజ్యాంగ రచయితల భావం కాదు

బెంగాల్ విషయంలో కేంద్రం అదే పొరపాటు చేసింది:- పోనీ, ఇవాళనైనా కదలిక వచ్చిందా ? ప్రత్యేక కారణంగురించి పరిశీలన జరుగుతున్నది

గవర్నర్ ధావన్‌గారు దేశకోసమో విరీక్షణ్వారనే అభిప్రాయాన్ని దేశంలో అందరికీ కలిగించారు:- మొహమాట పడుతున్నారు:- కేంద్రం ఇంకా పరిశీలన,- అవలోకన,- పోవాలన దాటలేదు

బెంగాల్ జనావళికి శాంతి భద్రతలు అక్కరలేదని భావించడం మానవ స్వభావానికి వ్యతిరేకం:- 1943 మంది ఎవలేని బాధ లనుభవిస్తూ, అంతూ దరీ కనబడని విషాద పొరలంలో జీవిస్తున్నారు:- వారి హృదయాలు మొరటువారాయి. అంతరాంతరాలలో ఒంటరితనాన్ని భరించలేక, సంఘంపైన, అమానవ విలువల మీద, విశ్వాసాన్ని విడనాడారు

పైకాలజీ తెలియని రాజకీయ నాయకులు:- శాంతిలేని సమాజం:- ఆలంబనలేని జీవనం.

పురాణవ్యాధికి చికిత్స జరగాలి:- మొదటి అవసరం శాంతి భద్రతలు మిండుగా ఉన్న సమాజం: ప్రచండవాదుల అణచివేత.

కేంద్రప్రభుత్వం ప్రమాదకర విధానాన్ని అనుసరించి దేశానికి హాని కలిగిస్తున్నది:- ధావన్‌గారు తన గురుతర బాధ్యతలను నిర్వహించడంలో విఫలమవుతున్నారు:- ఆయనకు ఏవైనా యిబ్బందులుంటే కేంద్రానికి తెలియజేయడం అవసరం:- అదనపు సహాయం కావాలంటే కేంద్రం అందించాలి:- అంతేగాని, జాప్యం పనికిరాదు:- ప్రెసిడెంటు పరిపాలనను కాలక్షేప ప్రభుత్వంగా, కేంద్రంగాని, గవర్నరుగాని భావించరాదు:- ఉభయులూ యిది అగ్ని పరీక్ష

ఇవాళ బెంగాల్:- రేపు మరొక రాష్ట్రం:- పక్షలైటులను సత్వరం అణచివేయకపోతే, దేశ పరిపాలకులు పశ్చాత్తాపం చెందే సమయం ముమ్మందు వస్తుంది

దేశంలోని శాంతిప్రియులు, ప్రజాస్వామ్యవరళి జీవనవిధానాన్ని అభిమానించేవారు, మేలుకోవాలి:- కేంద్ర ప్రభుత్వాన్నీ, గవర్నర్ ధావన్‌గారినీ హెచ్చరించాలి:- దురాక్రమణ దారులను మూలమంది వెడలగొడితే, రుధిరపాతం జరుగుతుందని శ్రీ జ్యోతిబసు ప్రకటించారు:- హింసాచర్యలను అంత బహిరంగముగా ప్రోత్సహిస్తున్న వారిని ప్రభుత్వం ఏమీ అనదు:- గాంధీజీ స్మృతిని అవమానించిన వారిని మాత్రం చూడవట్లు ఊరుకుంటుంది.

మెకాంగ్ నదీతీరాన శాంతి గురించి ఆందోళన చెందడం అవసరమేగాని, ఇక్కడ మన పద్మానదీ తీరమూ, కావేరీనదీ తీరమూ, ప్రశాంతంగా ఉండడానికి కఠిన చర్యలు తీసుకుని విజయాన్ని పొందించడం మన పాలకుల ప్రాథమిక కర్తవ్యం:- ఇంట గెలిచి రచ్చ గెలవాలి.

మే23ననగరంలో నేపాలీనెట్ వినోద కార్యక్రమాలు

హైదరాబాదు, ఏప్రిల్ 24

పేదసేవాలీ బాలల సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు నిధులు పరుగుపెట్టడానికి రాష్ట్ర గుర్రాల సంఘం పచ్చే నెల 23వ నగరంలో నేపాలీ నైట్ పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నది.

గుర్రాల సంఘం తిరుపుడ ఒక ప్రతినిధివర్గం ఇటీవల ఇక్కడనుండి బొంబాయికి వెళ్ళి ప్రసంగ విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి సీతారాదేవిని కలుసుకొని నేపాలీనైట్ కార్యక్రమాల గురించి వివరించి ఈ సందర్భంలో స్వంతి నృత్యబృందాలలో సంగీత నృత్యప్రదర్శనాలు ఇవ్వవలసిందిగా ఆమెను కోరిందానికి ఆమె అంగీకరించినట్లు తెలుస్తున్నది బొంబాయి వెళ్ళిన ఈ ప్రతినిధిబృందానికి పట్టు అధ్యక్షుడు ప్రొఫెసర్ పి. ఎ ఆదమ్‌కాయిత్యం నాయకత్వం వహించారు దీనిలో శ్రీయుతులు సుజక్ బహదూర్ ఎస్. ఎ బసీల్ కుమారి మంజు, మోతీలాల్ నేపాలీ తదితరులు కలరు ప్రతినిధివర్గ సభ్యులు బొంబాయిలోని ప్రముఖ సినీ కళాకారులను అడుగుకొని నేపాలీ నైట్ కార్యక్రమాలలో పాల్గొన వలసిందని కోరారు.

'రాష్ట్రప్రభుత్వాలను కూలద్రోయడంపైనే అపరిమితమైన శ్రద్ధ'

కమ్యూనిస్టులను కూడా విస్మరిస్తున్న కేంద్రంపై ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శ

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (యు ఎన్ ఐ)

తమ అడుగులకు మడుగులొత్తని రాష్ట్ర ప్రభుత్వాలను వివిధ పద్ధతుల ద్వారా కూలద్రోయడానికి ప్రయత్నిస్తున్నందుకు, దేశంలోని అనేక ప్రాంతాలలో కమ్యూనిస్టు హింసాకాండలను అరికట్టడంలో విఫలమౌతున్నందుకు అధికార కాంగ్రెసును ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గం నిన్న తీవ్రంగా విమర్శించింది.

రాజకీయ పరిస్థితిమీద కార్యవర్గం ఆమోదించిన ఒక సుదీర్ఘ తీర్మానంలో అధికారపార్టీ అనుసరిస్తున్న విధానాల పల ఎత్తుపడలవల్ల దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణకూ ఆర్థిక సుస్థిరతకూ భంగం వాటిల్లుతున్నదని ప్రతిపక్ష కాంగ్రెసు అభిప్రాయపడింది

దేశంలోని జాతీయ ప్రజాస్వామిక పక్షాలన్నీ, తమతమ అభిప్రాయ భేదాలను తుడిచివేసుకుని, ప్రమాదంలో చిక్కుకున్న ప్రజాస్వామిక మౌలిక రూపాన్ని పరిక్షించడానికై ఏకీభవించాలని కృషిచెయ్యాలని కార్యవర్గం అభ్యర్థించింది

మందేశం అంతరంగిక వ్యవహారాలలో విదేశీజోక్యం విరిహిస్తున్న పాత్రపట, విదేశీ శక్తుల జోక్యంపట జాగరూకత వహించాలని దేశప్రజానీకాన్ని కార్యవర్గం హెచ్చరించింది

ఈ సంకేతం రాష్ట్రప్రభుత్వాలపై పెరుగుతున్న తిరస్కార పార్టీవర్గాలు వివరించాయి

పంజాబ్, ఒరిస్సా, గుజరాత్, మైసూరు రాష్ట్రాలలోని రాష్ట్రప్రభుత్వాలను పడగొట్టడానికై కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతున్నదని కార్యవర్గం ఆరోపించింది. ఇందుకోసం పెద్దమొత్తాలలో డబ్బు బయటపెట్టి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, కంపెనీల నిరాహారదీక్షపై నిషేధం ఉన్నప్పటికీ కార్మిక లైసెన్సింగ్ విధానాన్ని అనుసరించి పెద పెద వ్యాపారులనుండి దొంగ నిరాహారాలు పనులు చెయ్యడం జరుగుతున్నదని కూడా తీర్మానంలో ఆరోపించారు

రాష్ట్ర ప్రభుత్వాలను కూలద్రోయడానికి కార్యక్రమంలో నిమగ్నమై ఉండి కేంద్రప్రభుత్వం దేశంలో అనేక ప్రాంతాలలో జరుగుతున్న తీవ్రవాద కమ్యూనిస్టు హింసా చర్యలను అణచడంలో విఫలమైంది తన క్రియాశక్తిని కప్పిపుచ్చుకోవడానికి రకరకాల సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నది. హింసాచర్యలకు మూలకారణం సాంఘిక ఆర్థిక అసంతృప్తి అన్న సిద్ధాంతం అలాంటిదే నని తీర్మానంలో వివరించారు.

రాష్ట్రపతిపాలన విధించిన తర్వాత తమ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిలో ఏలాంటిమార్పు జరుగలేదని పశ్చిమ బెంగాలు గవర్నరు పరిస్థితి శ్రద్ధగా, పట్టుదలతో ఎదుర్కోవడానికి బదులు పరిపాలనలోనూ, తదితర చోట్ల మార్క్సిస్టులు సమ్మిళితంగా వున్న వర్గాలతో రాజీలకు తలపడుతున్నారని డాక్టర్ నందర్ ఆరోపించారు

పక్షలైటులు, తదితర తీవ్రవాదపక్షాల కార్యకలాపాలవల్ల ప్రజలప్రాణాలకూ, ఆస్తులకూ ఏర్పడిన ప్రమాద పరిస్థితి మైసూరు నాయకుడు డాక్టర్ వీరప్ప అల్వాకూడా వివరించారు కేంద్ర ప్రభుత్వం ఉక్కుహస్తంతో వీటిని అణచాలని ఆయన సూచించారు.

రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని సవరించే హక్కును పార్లమెంటుకు తిరిగి ప్రదానం చెయ్యాలని ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ నాథ్ పాయ్ ప్రవేశపెట్టిన బిల్లుమీద కార్యవర్గం అసంతృప్తి వ్యక్తం జరిపింది.

ఈదర్యపట పార్టీ పక్షాలకు అధికమైన ఆదరణ లేదని పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ సాదిక్ అలీ, శ్రీ ఎస్. డి మిశ్రా అన్నారు.

ఈ సమస్యపై జరిగిన చర్చలో ప్రధాన పాత్ర వహించిన డాక్టర్ అల్వా ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు వారు గోలక్ నాథ్ కేసులో ఇచ్చిన తీర్పును బిన్నమైన తీర్పును మెట్రల్ బాంక్స్ కేసులో ఇచ్చివున్నారనీ, అదేవిధంగా బ్యాంకుల జాతీయకరణం కేసులోకూడా ప్రజాసంక్షేమాలకు ఆస్తులను స్వాధీనం చేసుకునే పార్లమెంటు హక్కును సుప్రీంకోర్టు ధృవీకరించిందనీ అన్నారు.

ప్రాథమిక హక్కుల అధ్యాయంలో ఉండి ఆ నిర్దిష్ట హక్కును మార్చి మేరకు గా చేసి, నాథ్ పాయ్ బిల్లును పరిశీలించడం తప్పదనీ, తమకు ఇష్టంగాలేని రాష్ట్ర ప్రభుత్వాలను విభిన్న పద్ధతులన్ని అనుసరించి పడగొట్టడానికి పూనుకున్న కేంద్రం తీరుపట్ల కూడా ఆయన ఆక్షేపణ వ్యక్తం చేశ

బ్రహ్మానంద చిత్రపురిలో సీటి సరఫరాకు ఉపయోగపడే టాంక్‌ను ఉపముఖ్యమంత్రి జె. వి. నరసింగరావు శంకుస్థాపన చేసిన దృశ్యం

భూస్వాములనుహతమార్చే కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలనినక్సలైట్ పార్టీవిజ్ఞప్తి

లుకతా ఏప్రిల్ 24 (యు ఎన్. ఐ.) పాయం తిరుగుబాటును అధికారాన్ని చేజిక్కించుకోవడానికి భూస్వాములను, వర్గ శత్రువులను నాశనంచేసే ఉద్యమాన్ని తీవ్రతరం విస్తృతం చేయాలని మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ తన సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

గత సంవత్సరపు సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు పశ్చిమ బెంగాల్‌లోని 15 జిల్లాలలోని 60 మంది వర్గ శత్రువులను హతమార్చినట్లు పార్టీ తెలియజేసింది.

మార్క్సిస్టు- లెనినిస్టుపార్టీ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీపత్రిక "దేశ్‌వ్రతి" ప్రత్యేకంగా విజ్ఞప్తిచేస్తూ సంపాదకీయం వ్రాసినది.

కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు పార్టీలను రివిజనిస్టులని పేర్కొంటూ, ఆ రెండు పార్టీలు వర్గ శత్రువులతో కలసిపోవడానికి సిద్ధపడ్డాయని తెలియజేసింది.

మార్క్స్ లెనిన్, మావో బోధనలపై కృతి నిశ్చయంతో ఉన్న మార్క్సిస్టు- లెనినిస్టు పార్టీ ఒక్కటే ప్రజలలో విప్లవ చైతన్యాన్ని తీసుకురాగలుగుతుంది.

ఈ సంవత్సర కాలంలో పార్టీ సాధించిన విజయాలు ఎన్నో వున్నాయి.

నక్సల్‌బరి, శ్రీకాకుళంలో పోరాటం ప్రారంభించిన తరువాత మావో ఆలోచనా విధానంలోనిస్థాపకుడైన శ్రీ చారు మజుందార్ మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీని స్థాపించారు.

ఏ దారీ దొరకక అయోమయ పరిస్థితిలో ఉన్న దేశ ప్రజలకు ఈ కొత్త పార్టీ దిక్కుగా లభించడంతో ఉద్యమం దావానలంలా పది రాష్ట్రాలకు వ్యాపించింది

మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ అవతరించిన ఒక్క సంవత్సరంలోనే అధికారపరంగా సమైక్యత లోపించింది పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఐక్య సంఘటన పడిపోయింది. రాష్ట్రపతి పరిపాలన ఏర్పడింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని ఆ సంపాదకీయంలో వివరించారు.

మనదేశంలో అమెరికా సైనిక అధికారుల పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

మనదేశంలో మూడు రోజులపాటు పర్యటించే నిమిత్తం, అమెరికాలోని జాతీయ సైనిక కళాశాల తాలూకు 40 మంది విద్యార్థులు, 11 మంది అధ్యాపకులు, లేఫ్ట్‌నెంట్ జనరల్ డేవిడ్ ఆర్. బోల్ నాయకత్వం క్రింద కాబూల్ నుండి వెళ్ళిన ఇక్కడకు వచ్చారు రక్షణ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, సదాతి దళ సిబ్బంది ప్రధానాధికారి జనరల్ ఎస్. హెచ్. ఎఫ్. జె మానెక్షా నౌకా దళ సిబ్బంది ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎస్.ఎమ్.నందా వైమానిక దళ సిబ్బంది ఉపప్రధానాధికారి ఎయిర్ మార్షల్ పి.సి.దేవ్‌సింగ్‌ను వారు కలుసుకొన్నారు నేడు వారు ఆగ్రానగరం సందర్శించారు రేపు వారు ఇక్కడి నుంచి రాజధానికి బయలు దేరుతారు.

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా? లేకపోతే చాలా అనుభవములడ్డా!! మలిక్‌ను

సెక్స్ స్పెషలిస్టు సంప్రదించండి బలహీనతకు, వరాల బలహీనతకు. స్త్రీ పురుషుల ఈ మైనరోగాలకు ఐక్య చికిత్సయందును చికిత్సచేయబడును. గత 150 సంవత్సరాలనుంచి వైద్యశాస్త్రం వారి ఇంటి వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మనుగడుడు. అయినను మీరు సంప్రతించి కొత్త జీవితమును, కొత్త శక్తిని, బలాన్నిహంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు చికిత్సకోసముగా సంప్రదించండి దుందులు యంత్రాలతో చికిత్స చేయబడును వెంటనే గుణమిచ్చును

సంప్రతించు వేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు 5-00నుంచి 8-00 వరకు. ఫోన్ నంబర్ 35401 ఆదివారం లంచ్ డిస్పెన్సరీ తెరచి వుంటుంది

మోడరన్ డిస్పెన్సరీ

పెద్ద లేక్‌టాంక్‌సమీపం. ఎస్టుపోర్. నారాయణగుడ పోస్టు. హైదరాబాద్

గమనిక పరిరంలు పౌరులకు శుభవార్త. మీ పరిరంలో డాక్టర్ మలిక్ ను 24-4-70 నుంచి 30-4-70 వరకు స్వయంగా సంప్రదించండి. చిరునామా: రుహేశ్వరీ లాడ్జి, స్టేషన్ రోడ్, పరిరంలు.

(B.A.P.)

యాత్రాకేంద్రంగా భద్రాచలం

అభివృద్ధి అవకాశాలపై మంత్రి చర్చలు

హైదరాబాదు, ఏప్రిల్ 24

సమాచార పౌర సంబంధశాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు గత మంగళవారం భద్రాచలంలో పత్రికాప్రతినిధులు సమావేశంలో మాటాడుతూ భాకుస్థాయిలో భాకుసమాయ పౌర సంబంధశాఖాధికారి పదవి స్వతంత్రంగా ఉండాలని చెప్పారు

జిల్లా పౌర సంబంధశాఖాధికారి విధులను గురించి మాటాడుతూ ఆయనప్రభుత్వానికి పత్రికలకు మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరించాలని ఆయన స్వతంత్రజిల్లా అధికారిగా వ్యవహరించాలని మంత్రి అన్నారు.

భద్రాచలాన్ని యాత్రాకేంద్రంగా అభివృద్ధిపరచే అవకాశాన్ని గురించి మాటాడుతూ ఇక్కడ సంవత్సరం పొడుగునా అనేకమంది యాత్రికులు వస్తూ ఉంటారు కనుక ఇక్కడ యాత్రాకేంద్రాన్ని కలకాలమని మంత్రి చెప్పారు.

ఆ తరువాత, ఖమ్మంలో భాకు పరిహాయి పౌర సంబంధశాఖాధికారుల సమావేశంలో మాటాడుతూ, ప్రభుత్వ ప్రధాన విధానాలను కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేదూ, వాటిపట్ల ప్రజలనుండి అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేసే విషయమై సమాచార పౌర సంబంధశాఖ ప్రముఖ పాత్ర వహించాలని మంత్రి చెప్పారు. సమాచార పౌర సంబంధశాఖ ప్రభుత్వానికి చక్షుశ్రోత్రేంద్రియములుగా పనిచేయాలని చెప్పారు. భాకు సహాయ పౌర సంబంధశాఖాధికారులు ఉన్న సౌకర్యాలను సంపూర్ణంగా వినియోగించి ప్రభుత్వ కార్యక్రమాలపాలను ప్రచారమివ్వాలని ఉద్బోధించారు ప్రభుత్వం వీరి పర్యటనను పరిశీలనలను మెరుగుపరచడానికితగిన శ్రద్ధ వహిస్తుందని ఆయన హామీ ఇచ్చారు

అంతకుముందు మంత్రికి ఇన్‌చార్జి జిల్లా పౌర సంబంధశాఖాధికారి శ్రీ కె ఎస్ రామానందరావు స్వాగతం చెప్పారు. జిల్లా భాకు సహాయ పౌర సంబంధశాఖాధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. నరసింహస్వామి కృతజ్ఞతాభివందనలు సమర్పించారు.

"కార్పొరేషన్ వ్యవహారాలపై సి.బి.ఐ. దర్యాప్తు"

గోస్వామి, రహమత్‌అలీ అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పై గల అక్రమవ్యవహారాలను సంబంధించిన ఆరోపణలపై సి.బి.ఐ. ద్వారా దర్యాప్తు జరిపించవలసి ఉంటుందని ఇద్దరు కార్పొరేటర్లు శ్రీ దేవేంద్రపురిగోస్వామి సయ్యద్ రహమత్ అలీ అభిప్రాయపడ్డారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ గోస్వామి ఆంధ్రభూమి ప్రతినిధితో మాటాడుతూ కార్పొరేషన్ పని చేస్తున్నతీరును పరిశీలించడానికి అధికారిని నియమించితిమాత్రాన లాభంలేదన్నారు

కార్పొరేషన్‌లో అవినీతిని తొలగించాలని ప్రభుత్వం గట్టిగా కోరుకున్నట్లయితే సి.బి.ఐ. ద్వారా దర్యాప్తు జరిపించాలని ఆయన అన్నారు.

కార్పొరేషన్ పట్ల ప్రజలకు విశ్వాసం పోయిందని ఆయన అన్నారు

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆకాయితపన్ను రద్దు చేసారని, ఆకాయితపన్ను రద్దు చేసేటప్పుడు ఆదాయాన్ని ప్రభుత్వం గానీ కార్పొరేషన్‌ను సంప్రతించలేదని శ్రీ గోస్వామి అన్నారు.

ఆకాయితపన్ను రద్దు చేయడంవల్ల నష్టాలు లాభిస్తాయని ఆయన అన్నారు.

ఆకాయితపన్ను రద్దు చేయడంవల్ల నష్ట పరిహారం క్రింద ఇవ్వవలసిన 45 లక్షలు పరిహారాలు ఆయన అన్నారు

నగరంలో పనులయ్యే అక్రమపన్నులు కార్పొరేషన్‌కు చేరకావలని అని సాధ్యం కాకపోతే అక్రమపన్ను మీద పర్యవేక్షణ వుంచాలని ఆయన సూచించారు.

వ హామాల పన్నుగురించి చెప్పుతూ నగరంలో గోడ మరమ్మతులకోసం యేటా 16 లక్షలు ప్రభుత్వం ఇవ్వడం అవసరమని ఆయన అన్నారు

కార్పొరేషన్ చట్టాన్ని సవరించాలని. చట్టం చాలా భారంగా ఉందని ఆయన అన్నారు

లిప్టన్

హిమాలయన్ గోల్డెన్ డస్ట్

ఎందుచేతననగా, లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ సామాన్యమైన టీ కాదు. ప్రపంచ ప్రజలందరికీ మరిపించే పరిమళాలు యిందులో పుష్కలంగా వున్నాయి.

పరిపక్వమైన చిక్కదనం, బ్రహ్మాండమైన రుచితో ఈ తీపి మేలైన పానీయం. అంతేకాదు, ప్రతి పొట్లమునందు ఎన్నో కప్పుల టీ లభిస్తుంది. పేపింపుటకు, యిచ్చుటకు కూడా తాలా సంతోషదాయకము.

అందుకే ప్రజల అభిమానము పొందినది.

లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ.

HGC-9 TEL

UPTON లిప్టన్స్ అంటే మంచి టీ

సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణ దృష్టితో ప్రజా సమస్యల పరిష్కారం

హైదరాబాద్ డి సి సి సమావేశంలో నరసారెడ్డి సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ఎ ఎన్ ఎస్)

కాంగ్రెస్‌వాదులు ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకుని వారి సమస్యలను సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణ దృష్టితో పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి నరసారెడ్డి ఉద్బోధించారు

బొంబాయి కాంగ్రెస్ మహాసభ తీర్మానాన్ని అనుసరించి యీ కృషి కొనసాగాలని ఆయన అన్నారు.

హైదరాబాదుజిల్లా కాంగ్రెస్ కమిటీ పర్యవేక్షణ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలాఅన్నారు. తెలంగాణ సమస్యప్రధానంగా ప్రాంతీయ అసమానతలు అడ్డంకుగా మారుతుడిన తీరానికి సంబంధించినదేనని శ్రీ నరసారెడ్డి అన్నారు.

నిరుద్యోగం అరికి మాంద్యపరిస్థితుల వల్ల ఏర్పడిన సమస్యలను అదనుగా తీసుకొని కొందరు నాయకులు ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్పుతూ ఉన్నారనితెప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీ నరసారెడ్డి అన్నారు. ప్రధాని ఇందిరాగాంధీ అనుసరిస్తున్న పథకాన్ని పథకంగా అమలు చేస్తే తెలంగాణ సమస్య పరిష్కారం కాగలదని శ్రీ నరసారెడ్డి అన్నారు

అంతకుముందు డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య శ్రీ కైలాస్ రెడ్డి శ్రీమతి లక్ష్మీదామోదర్ శ్రీ ప్రభృతులు. కార్యకర్తలనుదేశించి ప్రసంగించారు. హైదరాబాద్ డి. సి. సి. అధ్యక్షులు శ్రీ జనార్దన్ మోహన్ రెడ్డి స్వాగతం చెప్పారు

నిరాహార దీక్షకు సీనియర్ లెక్చరర్ల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

విద్యుచ్ఛక్తిబోర్డు అధికారుల పాశవిక చర్యలకు నిరసనగా వచ్చే నెల మొదటి వారంలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్లు నిరాహారదీక్ష ప్రారంభించనున్నారని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణ విభాగపు సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి.ఎన్ ఆచార్య ఒక ప్రకటనలో తెలియజేసారు.

సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్లు 1964వ సంవత్సరపు ఇంక్రిమెంటును కావాలని బోర్డు అధికారులు ఆపివేసారనీ దీనితో రెండు జోనులకు చెందిన సీనియర్ లైను ఇన్‌స్పెక్టరుకు ఈ ఇంక్రిమెంటును ఇచ్చి మూడవ జోను వారికి సమస్య లేదనీ, అధికారులు పాక్షిక దృష్టితో వ్యవహరిస్తున్నారనీ ఆయన ఆరోపించారు.

రవీంద్రభారతిలో పొదుపు ఉద్యమంపై నాటిక ప్రదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 24

రవీంద్రభారతిలో ఇటీవల పొదుపు చిబృందం వారి ఆధ్వర్యంలో పొదుపు ఉద్యమం గురించి సాంస్కృతిక ప్రదర్శన జరిగింది.

పంచాయతీ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవంజరిపారు. పొదుపు ఉద్యమంవల్ల రాష్ట్రం పురోభివృద్ధిచెందనీ మంత్రిఅన్నారు

ఆ తరువాత పోతుగూచి పొదుపరి మంచితనం నాటికను ప్రదర్శించారు.

రవీంద్ర నాట్యకళా సమితి వారు శ్రీ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లకిడి చెప్పారు.

వినోబానగర్ బస్తీకమిటీ

సికిందరాబాద్ ఏప్రిల్ 24

లాలీ చేటలోని వినోబానగర్ బస్తీ కమిటీకి తొమ్మిదిగురువు సభ్యులను ఎన్నుకున్నారు.

అధ్యక్షులు ఎస్.ఎన్ నరసింహ, ఉపాధ్యక్షులు జి బాబురావు ప్రధాన కార్యదర్శి బి రామస్వామి సహాయ కార్యదర్శి జి రాజయ్య, కోశాధ్యక్షుడు బి. మల్లేశ్ విరుగాక బి పార్థసారథి, దిగంబరసింగ్ జి నరసింహ, ఎం. మల్లేశ్వరరావు, బాల్ రామ్, అబ్దుల్ రహమాన్ బి. బాల్ రాజు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఎడ్మిరల్ నందా నికోబార్ దీవుల సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

అండమాన్ నికోబార్ దీవులలోని నౌకాదళ సామర్థ్యం సిబ్బందికి ప్రస్తుతం ఇస్తున్న శిక్షణను తీవ్రం చేయాలనిన అవసరం ఎంతైనా ఉన్నదనీ ఈ శిక్షణను మరింత ప్రయోజనకరంగా రూపొందించాలనీ నౌకాదళ సిబ్బంది ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ ఎస్. ఎమ్ నందా అన్నారు అండమాన్ నికోబార్ దీవులలో ఇటీవల జరుగుతున్న పర్యటించిన సందర్భంగా ఆయన విలేకరులతో అన్నారు.

నౌకాదళ సిబ్బంది ప్రధానాధికారి పదవిని స్వీకరించి తర్వాత ఈ దీవులలో సందర్శించడం మొదటిసారి కావడం వల్ల వైస్ అడ్మిరల్ నందా ఇక్కడి ఏర్పాటు చేసిన నౌకాదళ స్థావరాన్ని పరిశీలించారు నౌకాదళం తాలూకు తూర్పుమండలం ప్రధానాధికారి యి ఫ్లాగ్ అధికారి ఎడ్మిరల్ కె ఆర్. నాయర్, వైస్ అడ్మిరల్ నందా వెంట ఉన్నారు. పోర్ట్‌బ్లెయర్ వద్ద నౌకాదళానికి కిల్చినున్న పదవ యార్డులను ఆయన పరిశీలించారు ధాన్యాగారాలను నిర్మాణం చేసిన ఆయన శలకించారు. ఈ అనుభవ నిర్మాణంలో, పోర్టుబెయర్ వాసులకు మంచినీటి కొరత తీరుతుంది.

మహబూబ్ కాలేజి సైన్సు టీచరుకు విద్యార్థుల పిడ్గోలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

మహబూబ్ కాలేజి సైన్సు టీచరు శ్రీ వి రామ్మోహన్ రెడ్డి జూనియర్ లెక్చరర్ గా నియమితులైన సందర్భంలో ఆయనకు కాలేజి 12వ తరగతి విద్యార్థులు పిడ్గోలు పలికి సన్మానం చేసారు కాలేజి విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ ఎన్ శశిశంకర్ అతిథులకు స్వాగతం చెప్పారు సభలో శ్రీయుతులు వి ఆర్ కె. రెడ్డి పి హెచ్. వి రామకృష్ణ, బి. సత్యప్రసాద్ ప్రసంగించారు.

ఉస్మానియా యూనివర్సిటీకి జర్నలిజం గ్రంథాల బహూకరణ

హైదరాబాద్ ఏప్రిల్ 24

జర్నలిజంపై పరిచారి సాధనాలపై రచించిన గ్రంథాలను అమెరికా సాంస్కృతిక కేంద్రం డైరెక్టరు డేవిడ్ గ్రే ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం శాఖకు ఇటీవల అందిచేసారు. సానిక అమెరికా సమాచార కేంద్ర వీటిని విరాళంగా ఇచ్చింది.

సమకాలిక సాంఘిక, ఆర్థిక: రాజకీయ ధోరణులను జర్నలిస్టులు అర్థం చేసుకోవలసిన అవసరం, ఎంతైనా ఉందనీ శ్రీ గ్రే ఈ సందర్భంలో అన్నారు.

సాంఘిక శాస్త్రాన్ని ఆకళింపు చేసుకోవడంలో విద్యార్థులకు ఈ గ్రంథాలు తోడ్పడతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

జర్నలిజం శాఖ అధ్యక్షుడు శ్రీ జి.వీరభద్రన్ ఈ గ్రంథాలను [illegible] ఇచ్చిన అమెరికా సమాచార కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పారు.

పార్వతీపురం నక్సలైట్ కేసువిచారణకు మరో ప్రత్యేక కోర్టు: ప్రభుత్వ యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

రాష్ట్రపోలీసు నేర పరిశోధన విభాగం అధికారులు "పార్వతీపురం నక్సలైట్ కేసు" దర్యాప్తు ప్రారంభించారు. శ్రీకాకుళం విశాఖపట్టణం గుంటూరు, నెల్లూరు జిల్లాలు అంతిపురం జిల్లాలలో మార్క్సిస్టు లెనినిస్టు కమ్యూనిస్టు పార్టీ హింసాయుత ధ్వంసలన్నిటికి కలిపి పార్వతీపురం నక్సలైట్ కేసు అని వ్యవహరిస్తున్నారు

ఈ కేసులో మొత్తం 80 నేరాల క్రింద 148 మందిని పోలీసులు ఇప్పటికి నిందితులుగా పేర్కొన్నట్లు తెలుస్తున్నది. డి ఎస్. పి శ్రీ వీరభద్రారాయణరెడ్డి కేసు దర్యాప్తు చేసున్నారు.

ఈ రెండవ కుట్రకేసు విచారణకు కూడా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాపలి హత్యకేసు వల్ల చెరుపు దోపిడీ కేసువంటి నేరాలకు యీ నక్సలైట్ కార్యక్రమాలకు సంబంధం వున్నదనికూడా పోలీసులు భావిస్తున్నారు.

26 న వెనుకపడిన తరగతుల సంఘాల ప్రతినిధులసమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 24

త్రిగలో వెనుకపడిన తరగతుల కమిషన్ సమర్పించిన నివేదిక పంచాయతీరాజ్ సంస్థలు మున్సిపల్ ఎన్నికలగురించి పరిశీలించడానికి వచ్చే నెలలో హైదరాబాదులో తెలంగాణా సాయిలో వెనుకబడిన తరగతుల మహాసభ ఏర్పాటు చేస్తున్నట్లు వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ ఒక ప్రకటన చేసారు.

ఇటీవల తాను కొందరు వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు శాసన సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశపర్చిన సభలలో ఈ నిర్ణయం గైకొన్నట్లు ఆయన తెలిపారు.

మహాసభ ఏర్పాటు చూడడానికి ఒక ఆహ్వాన సంఘం నియమించడానికి ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం 4-30 గంటలకు జలదృశ్యంలో వెనుకబడిన సంఘాల ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు జిల్లా [illegible] ప్రజాప్రతినిధులు [illegible] ఏర్పాటుచేసినట్లు శ్రీలక్ష్మణ్ తెలియచేసారు.

కాపుసారా అమ్మిన ఇద్దరు వ్యక్తులకు 6 నెలల జైలుశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

రాములు, ఉరయ్య అనే ఇద్దరు వ్యక్తులు [illegible] అమ్ముతున్నారని [illegible] ఆయిన పోలీసు [illegible] ఇద్దరికీ [illegible] 6 నెలల శిక్ష విధించాయి.

గిరిజన సాంస్కృతిక పరిశోధన కేంద్రం సిబ్బంది సంఘం

హైదరాబాదు, ఏప్రిల్ 24

గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణకేంద్రం కలవతిరిగితి ఉద్యోగుల సంఘ కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు కార్యదర్శి యం. ఎ. అజీజ్ సహాయకార్యదర్శి పి. వి. రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ గులామ్ మొయినుద్దీన్. కోశాధికారి పి. వెంకన్నలు. కమిటీసభ్యుడు టి. వెంకన్న

ఇటీవల జరిగిన గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణకేంద్రం కలవతిరిగితి ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం సంఘశాఖను ఏర్పాటు చేసింది.

బొలారంలో నేడే అంబేద్కర్ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 24

మెడ్చల్ కులాల హక్కులపరిరక్షణ సంఘం బొలారం శాఖ ఆధ్వర్యంలో 25వ తేదీ శనివారం సాయంత్రం 6-30 కి డాక్టర్ అంబేద్కర్ 79వ జయంతి ఉత్సవం జరుగుతుంది. బొలారం సాయినాథపురంలో జరిగే సభలో హైకోర్టు న్యాయవాదులు సి హెచ్. చంద్రశేఖర్, వేదాంతిగారు ఉస్మానియా సెట్ సభ్యులు శ్రీ రామదేవ్ [illegible] పాల్గొంటారు. ఈ సభలో [illegible] ప్రభృతులు పాల్గొంటారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 17

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1970 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and to repatriates from Burma and Ceylon who migrated on or after the 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 25th May, 1970 (8th June, 1970 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1 and 3 permanent. Posts at S. Nos. 7, 9 and 10 temporary but likely to be made permanent. Posts at S. Nos. 5 and 6 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 4 and 8 temporary but likely to continue. Post at S. No. 2 temporary.

Posts at S. Nos. 2, 4 and 5 reserved for Scheduled Castes candidates. Posts at S. No. 7 reserved for officers who were commissioned in the Armed Forces as Emergency Commissioned/Short Service Commissioned Officers during the Emergency and are later released. If suitable candidates from reserved categories are not available, all the above posts are to be treated as unreserved. Post at S. No. 6 reserved for Scheduled Castes candidates who alone need apply.

1. **One Lecturer in Tibetan School of Foreign Languages, Ministry of Defence.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) Degree or diploma of a recognised university/institution or equivalent in Tibetan. (iii) Proficiency in English.

2. **One Research Officer(Transport), Planning Commission, New Delhi.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Economics of a recognised university, preferably with specialisation in Economics of Transportation, or equivalent. (ii) About three years' experience of research in the field of Transport Economics/Transportation.

3. **One Lecturer in Sugar Engineering, National Sugar Institute, Kanpur, Ministry of Food, Agriculture, Community Development & Cooperation.** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential: Degree in Mechanical Engineering of a recognised university or equivalent.

4. **One Assistant Engineer, Rehabilitation Reclamation Organisation, Ministry of Labour, Employment & Rehabilitation.** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900 plus project allowance as admissible to rules. Age 35 years and below. Qualifications essential (i) Degree in Mechanical/Electrical/Agricultural Engineering of a recognised university or equivalent; Or Diploma in Mechanical/Electrical/Automobile/Agricultural Engineering of a recognised university/institution or equivalent. (ii) Practical field experience for about one year for degree holders and about three years for diploma holders in maintenance, repairs and operation of heavy crawler tractors, light tractors for agricultural purposes, earthmoving equipment of different types and diesel and petrol driven transport vehicles. (iii) Knowledge of maintenance and operation of mobile field workshop units.

5. **One Assistant Mineral Economist (Intelligence), Indian Bureau of Mines, Ministry of Petroleum & Chemicals and Mines & Metals (Department of Mines & Metals).** Pay Rs. 400—40—800—50—950. Age 35 years & below. Qualifications essential (i) Master's degree in Geology or degree in Mining Engineering of a recognised university or a diploma of the Indian School of Mines and Applied Geology, Dhanbad, or equivalent. (ii) About three years' experience in a Government or private establishment dealing with data relating to mines and minerals.

